వైభవంగా నవరాత్రి ఉత్సవాలు



లింగాలపాడులో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు, నాయకులు, గ్రామస్తులు

జగ్గయ్యపేటఅర్బన్: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జగ్గయ్యపేట పట్టణంలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు బుధవారం పట్టణంలోని ఆయా చవితి మంటపాలలో కొలువై ఉన్న గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు గణనాథులను సందర్శించి పూజలు చేశారు. స్థానిక బంగారుకొట్ల సెంటర్‌లో ఉన్న శ్రీస్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో భాద్రపద శుద్ధ ఏకాదశి సందర్భంగా స్వామివారికి పసుపుకొమ్ములతో విశేష అలంకరణ, లక్ష్మీగణపతి హోమం చేశారు. అయ్యప్పనగర్‌లో అల్ఫా వారియర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంటపం వద్ద వేదపండితుడు భరద్వాజ్ శర్మ ఆధ్వర్యంలో మంగళగౌరీ సహిత కుంకుమార్చనను నిర్వహించారు. మార్కెట్ యార్డు ఎదురుగా ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద భక్తులకు అన్నదానం చేశారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి: గణపతి నవరాత్రులు మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా జరుగుతున్నాయి. నవరాత్రులను పురస్కరించుకుని గ్రామాలలో ఏర్పాటుచేసిన విగ్రహాలను మూడు, ఐదు రోజులు పూజలు నిర్వహించి నిమజ్జనానికి వేదాద్రి, ముక్త్యాల తరలించి నిమజ్జనాలు చేశారు. మరికొన్ని గ్రామాలలో తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి శుక్రవారం నిమజ్జనానికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాత్రి సమయాలలో పూజాకార్యక్రమం ముగిశాక స్వామివారి చేతిలో ఉన్న లడ్డూ ప్రసాదాన్ని వేలంపాట నిర్వహిస్తున్నారు. బుధవారం ఏనిమిదవరోజు పూజాకార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో పూర్తిచేశారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గణపతి మండపం వద్ద ఎనిమిదో రోజు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి హోమం చేశారు. ఆయా మంటపాల్లో శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

జగ్గయ్యపేట మండలంలో..

జగ్గయ్యపేట: వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలోని వేదాద్రి, ధర్మవరప్పాడుతండ, షేర్‌మహ్మద్‌పేట, అనుమంచిపల్లి తదితర గ్రామాలలో ఏర్పాటు చేసిన గణనాథులకు ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం ఎనిమిదవ రోజు స్వామి వారికి ఉండ్రాళ్ల పూజ, గరికపూజలను వేదోక్తంగా నిర్వహించారు. పట్టణంలోని లంబోదర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి వ్యవసాయ శాఖ ఏడీఏ భవాని ప్రత్యేక పూజలు చేశారు.

వీరులపాడు మండలంలో...

వీరులపాడు: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేక మంటపాలలో ఏర్పాటు చేసిన గణనాథులకు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. జుజ్జూరు గ్రామంలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి వారిని బుధవారం రూ. నాలుగు లక్షల కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారిని గ్రామస్తులు దర్శించుకుని పూజలు చేశారు.



పేట విఘ్నేశ్వరస్వామి ఆలయంలో పసుపు కొమ్ముల అలంకారంలో స్వామివారు



అయ్యప్పనగర్‌లోని మండపంలో మంగళగౌరీ సహిత కుంకుమార్చన చేస్తున్న మహిళలు



మక్కపేటలో గణపయ్యకు పూజలు చేస్తున్న భక్తులు



పెనుగంచిప్రోలు పాత సినిమాహాల్ సెంటర్‌లో..



పేటలో స్వామివారికి పూజలు చేస్తున్న భక్తులు

గణనాథునికి మాజీ ఎమ్మెల్యే పూజలు

నందిగామరూరల్: వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరు ఐక్యంగా, సంతోషంగా జరుపుకోవడం అభినందనీయమని నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని లింగాలపాడులో ఏర్పాటు చేసిన గణనాథునికి బుధవారం ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జన కార్యక్రమాల్లో తగిన జాగ్రత్తలు పాటించాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

క్లుప్తంగా

పుట్టగొడుగుల పెంపకంపై యువతకు శిక్షణ



మక్కపేట(వత్సవాయి): గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం మక్కపేటలోని మ్యారిసన్ జూనియర్ కళాశాల ఆవరణలో పుట్టగొడుగుల పెంపకంపై యువతకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు ఎం. రవికిషోర్, ఆర్.ప్రభావతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువత స్వయ్యం ఆర్థిక స్వావలంబనకు ఈ శిక్షణ దోహదపడుతుందని పేర్కొన్నారు. పుట్టగొడుగులు పెంపకంపై ఆసక్తి ఉన్న వారికి బ్యాంకులు రుణాలు కూడా అందిస్తున్నాయని, ఈ సదుపాయాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పాఠశాల హెచ్‌ఎం సీహెచ్ వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ క్రాంతికుమార్, గుంటూరు సామాజిక విజ్ఞాన కళాశాల (లాంఫాం) విద్యార్థులు పాల్గొన్నారు.

సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు



పరిటాల(కంచికచర్ల): ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో యూరియా నానో డీఏపీ, జీవన ఎరువులను వాడాలని గరికపాడు వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్ సూచించారు. మండలంలోని పరిటాల గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన ఎరువులు వినియోగిస్తే నేల సంరక్షణతో పాటు నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ ఎరువుల వాడకాన్ని పెంచాలని కోరారు. వ్యవసాయ అధికారుల సూచనలను రైతులు తప్పనిసరిగా పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్ర డీడీఏ వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి కె.విజయకుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

చెస్ టోర్నమెంట్ నిర్వహణ



జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని అయ్యప్పనగర్‌లోని కాకతీయ సేవాసమితి భవన్‌లో బుధవారం శ్రీవిశ్వకర్మ ట్యుటోరియల్స్ ఆధ్వర్యంలో చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఐదు కేటగిరీలు, వివిధ రౌండ్లుగా సాగిన ఈ టోర్నమెంట్ విజేతలుగా వీరేంద్రబాబు, నిహార్ సాయి, హర్షవర్మ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. అండర్-7 కేటగిరీలో విహాస్, ముషాహిదా, అండర్-9 కేటగిరీలో రిత్విక్ సాయి, గ్రేస్ జాస్మిన్, అండర్-11 కేటగిరీలో విష్ణుకౌశిక్, లక్ష్మీభువన, అండర్-13 కేటగిరీలో షాలమ్‌రాజు, వాత్సల్య, అండర్-15కేటగిరీలో సదావైభవ్, హిప్సిబా బహుమతులు గెలుచుకున్నారు. విజేలుగా నిలిచిన క్రీడాకారులకు జెడ్పీ బాలుర హైస్కూల్ హెచ్‌ఎం పీవీ నాగేశ్వరరావు బహుమతులను అందజేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఆదివారం నిర్వహించే చెస్ కోచింగ్ క్లాసులకు హాజరుకావడం ద్వారా క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు.

పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలి



నందిగామటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని పలు రకాల పన్నులను నూరుశాతం వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ లోవరాజు ఆదేశించారు. పట్టణంలోని ఒకటి, తొమ్మిది సచివాలయాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సచివాలయాల్లో అందుతున్న సేవలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ముఖ్యంగా సచివాలయాలలో అందిస్తున్న ఆయా సర్వీసులకు చెల్లించిన చలానా నగదును సకాలంలో బ్యాంకులో జమ చేయాలన్నారు. ఆస్తి, నీటి, ఖాళీ స్థలం పన్నులు బకాయిలున్న వారికి నోటీసులు జారీచేసి నూరు శాతం పన్నులు కట్టించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

బాధ్యతల స్వీకారం

నందిగామరూరల్: మండలంలోని మాగల్లు సొసైటీ చైర్మన్ సూరంపల్లి అప్పారావు, సభ్యులుగా కొరగంటి ముక్కంటయ్య, గారిగంటి భద్రమ్మ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారిని నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీరాం ధనుంజయ, తోట నాగమల్లేశ్వరరావు, మన్నే కళావతి, గాడిపర్తి శ్రీనివాసరావు, చెరుకూరు సాంబశివరావు, హైమారావు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల ఆందోళన



సొసైటీ కార్యదర్శిని ప్రశ్నిస్తున్న రైతులు

చిల్లకల్లు(జగ్గయ్యపేట): యూరియా కోసం జగ్గయ్యపేట మండలంలోని ఆయా గ్రామాల రైతులు బుధవారం ఆందోళనకు దిగారు. జగ్గయ్యపేటలోని ది కృష్ణా రైతుసేవా సహకార పరపతి సంఘం ఎరువుల విక్రయ కేంద్రంలో యూరియా తీసుకునేందుకు మండలంలోని చిల్లకల్లు, బలుసుపాడు, తిరుమలగిరి అనుమంచిపల్లి, గండ్రాయి, వేదాద్రి, అన్నవరం గ్రామాల నుంచి రైతులు ఉదయం తరలివచ్చారు. అయితే రైతుల అవసరాలకు తగినంతగా యూరియా లేకపోవడంతో రైతులు కొద్దిసేపు ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న సమీప పోలీస్‌స్టేషన్ సిబ్బంది అక్కడకు చేరుకోగా, అందుబాటులో ఉన్న 335 బస్తాల యూరియాను సొసైటీ కార్యదర్శి నారాయణ రైతులకు సర్దుబాటు చేశారు. అయితే ప్రభుత్వం నుంచే యూరియా సరఫరా తక్కువగా ఉందని, ఈ నెల ఆరున మరోసారి యూరియా అందజేస్తామని అధికారులు రైతులకు వివరించారు.

ఎరువుల దుకాణాల తనిఖీ



కంచికచర్ల: యూరియాను బ్లాక్‌మార్కెట్‌కు ఎరువుల దుకాణాల యజమానుల లైసెన్స్‌ను రద్దు చేయడంతోపాటు కేసు నమోదు చేస్తామని కంచికచర్ల మండల వ్యవసాయ అధికారి కె.విజయకుమార్ హెచ్చరించారు. స్థానిక ఎరువుల దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్ట్రార్, నిల్వలను పరిశీలించారు. అనంతరం ఏవో మాట్లాడుతూ కంచికచర్ల మండలంలో డీలర్ల వద్ద 125.51 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వివరించారు.

పనుల పరిశీలన

జగ్గయ్యపేట అర్బన్: ఆర్టీసీ కాలనీలో సాగుతున్న మంచినీటి పైపులైన్ పనులను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర బుధవారం పరిశీలించారు. 25రోజుల కిందట పైపులైన్ పగిలి ఆర్టీసీ కాలనీకి మంచినీటి సరఫరా నిలిచిపోగా, మరమ్మతు పనులను పూర్తిచేసిన అనంతరం నీటిసరఫరాను పునరుద్ధరించినట్లు చైర్మన్ రాఘవేంద్ర తెలిపారు. కార్యక్రమంలో డీఈఈ శివకోటేశ్వరరావు, ఏఈ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

7న జిల్లా మహాసభ

నందిగామరూరల్: ఈనెల ఏడో తేదీన ఎస్టీయూ భవన్‌లో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ఐదవ మహాసభను నిర్వహించనున్నట్లు ఆసంఘ జిల్లా కార్యదర్శి సుప్రజ తెలిపారు. మహాసభను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు కటారపు గోపాల్, ఆదూరి సుశీల పాల్గొన్నారు.